# విజయం


అక్షర సమరానికి నాంది..


ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 08

సోమవారం /జులై 17 / 2023

https://vijayamdaily.com




ఒకరు కాదు.. వందలు కాదు.. 2వేల కుటుంబాలు.. 4వేల మంది జనం.. ఎక్కడ నుంచి వచ్చారనుకుంటుంటే కుప్పలు తెప్పలుగా వచ్చిన నిరుపేదలు పక్కా ప్లాన్ అమలు చేశారు.. మహిళలు రోడ్లపై కర్రలతో కుర్చోని కాపల కాస్తే పురుషులు గుడిసెలు వేసుకున్నారు.. ప్రభుత్వ భూమిని అక్రమించుకునే ప్రయత్నం చేశారు.. ఒక గంటలోనే సీన్ అంతా మారిపోయింది.. అంతా అనుకున్నట్లుగానే జరిగింది.. దీంతో వెలుగుమట్ల గ్రామ శివారులోని గుట్ట వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది..చివరికి అధికారపక్షానిదే పై చెయ్యి అయ్యింది.. నిరుపేదలు వెనక్కి తగ్గి ఇంటిదారి పట్టాల్సి వచ్చింది.. అసలు ఇంత జరగడానికి కారణం ఎవరు..? భూమిని అక్రమించుకోవాలనే ఆలోచన ఎవరిది..? నిరుపేదలకు ఎందుకు ఈ ఆలోచన వచ్చింది..? ఇన్నాళ్లు లేని ఆలోచన ఈ రోజు ఎందుకు వచ్చింది..? అసలు వాళ్ల లక్ష్యం ఏమిటి..? నిర్లక్ష్యం ఎవరిది..? లాభం ఎవరికి..? నష్టం ఎవరికి..? భూదాన్ భూమి బాధితులేవ్వరు..? భూమిపైకి వచ్చి అక్రమణలకు పాల్పడిందేవ్వరు..? పట్టాదారులేవ్వరు..? పరదాలేసిందేవ్వరు..? భూ పోరాటంలో గెలిచిందేవ్వరు..? బలైందేవ్వరు..? ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఏం జరుగుతోంది..? విజయం న్యూస్ స్పెషల్ స్టోరీ..

- భూదాన్ భూమి బాధితుల సమస్య నిజమేనా..?
- అసలు బాధితులున్నారా..? కల్పించారా..? కావాలనే అక్రమణానికి వచ్చారా..?
- 2014 నుంచి ఇప్పటి వరకు ఎందుకు ఆలస్యమైంది
- ఇప్పుడే ఎందుకు అక్రమణకు గురవుతోంది..
- ఒక్కసారిగా మూక్కుమ్మడి దాడి ఎలా సాధ్యం..?
- కదిలించిందేవ్వరు..? కవ్వించిందేవ్వరు..? కనిపించని ఆ ఘనుడేవ్వరు..?
- పోలీసులు ఎందుకు పసిగట్టలేకపోయారు..
- ఒక్కరోజుకే పరిమితమైన ఉద్రిత్తి
- వెలుగుమట్లలో ఏం జరుగుతోంది..?

# ఉన్నదేవ్వరు..?

## నిరుపేదల గోడు వినేదేవ్వరు..?

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్) రాజకీయ క్రీడాల్లో నిరుపేదలు ఓడిపోయారా..? వెలుగుమట్ల భూదాన్ భూ అక్రమణ విషయంలో నిరుపేదల బలైయ్యారా..? అక్రమణ చేయాల్సిన అవసరం ఇప్పుడేందుకు వచ్చింది.. ఇన్నేళ్లపాటు ఎక్కడున్నారు..? ఎందుకు ఎన్నికల సమయంలో రాజకీయ క్రీడాలో మునిగిపోయారు.. చివరికి పేదలకు మిగిలిందేంటి..? పేదలకు న్యాయం జరిగిందా..? నష్టం జరిగిందా..? నడిపించిన వారు న్యాయం చేశారా..? నష్టం చేయించారా..? వెలుగుమట్ల గ్రామంలోని భూదాన్ భూమి పై 'విజయం' పత్రిక ప్రత్యేక కథనం.


➤ వివరాలు 02లో..




## లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న భట్టి దంపతులు

- కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ పండితులు.
- సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం


➤ వివరాలు 05లో..


(ఖమ్మంప్రతినిధి/హైదరాబాద్-విజయం న్యూస్) సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కుటుంబ సమేతంగా లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మ వారిని ఆదివారం దర్శించుకున్నారు.

## ఖమ్మంలో

# బోనాల జాతర

### 48, 47వ డివిజన్లో బోనాలను ప్రారంభించిన ఖమ్మం మేయర్



(ఖమ్మంకార్పోరేషన్-విజయం న్యూస్) ఆషాడ మాసం చివరి ఆదివారం పురస్కరించుకుని కాలవొడ్డు సమ్మక్క సారక్క ఆర్చి 48వ డివిజన్ కార్పొరేటర్లు తోట రామారావు గోవిందమ్మ దంపతుల కాంప్లెక్స్ నుండి 47 వ డివిజన్ కార్పొరేటర్లు మాటేటి అరుణ నాగేశ్వర్ రావు బొక్కల గడ్డ లోని శివ దుర్గ మందిరం వరకు సుమారు 500 వందల నుంచి 600 వందల మందితో ఈ రెండు డివిజన్ల ప్రజలు బోనాలు


➤ వివరాలు 05లో..

# తెరవెనక ఉన్నదేవ్వరు..?



**మొదటి పేజీ తరువాయి..**

ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో కొత్తకలెక్టరేట్ సమీపంలోని ఈనాడు కార్యాలయం వెనకవైపున ప్రభుత్వ భూమి, ఎన్ఎస్పీ ఖాళీ స్థలం ఉంది. వెలుగుమట్ల రెవెన్యూ గ్రామపరిధిలోని 147,148,149 సర్వే నంబర్లలో దాదాపు 62 ఏకరాల 7 గుంటల్లో భూదాన్ బోర్డ్ భూమి ఉంది. 2014లో భూదాన్ భూములంటూ నామకరణం చేసిన ప్రభుత్వం నిరుపేదలకు పంచే ప్రయత్నం చేసింది. దీంతో నవోదయ కాలనీకి చెందిన మొత్తం 2000 మంది భూధాన్ భూమి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అందులో సుమారు 400 మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఇంకా దాదాపు 1600 మంది కి భూధాన్ భూమిలో ఇళ్ళ స్థలం ఇవ్వలేదు. ప్రొసిడింగ్స్ ఇచ్చిన వారిలో చాలా మంది ఇండ్లు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నారు. కొంత మంది ఆ భూమిని విక్రయించుకున్నారు. అయితే పట్టాలు రావాల్సిన బాధితులు అప్పటి నుండి ఎన్నో సార్లు అధికారుల చుట్టూ, మంత్రుల చుట్టు, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్న పట్టించుకోలేదని కాలనీవాసులు చెబుతున్నారు. ఎన్నో ఎళ్ల నుంచి వేచి చూస్తున్నామని, అయిన ఏ ప్రభుత్వం కూడా మాపై కరుణ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ నవోదయ కాలనీ వాసులు ఇప్పుడు అక్కడే ఉన్నారా..? అనే సందేహాలు కలుగుతు న్నాయి.. అయితే శనివారం ఉదయం 6గంటలకు సుమారు 2000కుటుంబాల ప్రజలు మూకుమ్మడిగా పక్కాప్లాన్ ప్రకారం ఆటోలలో రేకులతో, స్థంబాలతో భూమిపైకి వచ్చిన నిరుపేదలు, గంటల వ్యవధిలోనే తాత్కాలిక ఇండ్లను నిర్మించుకున్నారు. ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేట్ భూముల్లో కూడా వెంచర్లను తయారు చేసుకున్నారు. చీరముక్కలతో, తాడ్లతో, కర్రలతో సుమారు 100 నుంచి 150 గజాలు వచ్చే విధంగా ప్లాట్లను తయారు చేసుకుని తాత్కాలికంగా ఇండ్లను నిర్మాణం చేసుకున్నారు. ఇంత మంది ఒక్కరోజు ఎలా వచ్చారు, ఎవరు వీరిని నడిపించారో ఎవరికి అర్థం కాలేదు. కానీ ఒక్కసారిగా గుంపులుగుంపులుగా వచ్చి ఈ భూమిపై చొరబడి అక్రమించుకునే ప్రయత్నం చేశారు. ఇదంతా చూస్తుంటే నిరుపేదలు పక్కా ప్లాన్ ప్రకారం ఆ భూమిపైకి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఒక్కరోజు గంటల వ్యవధిలోనే 2000 కుటుంబాలు 4వేల మంది మూకుమ్మడిగా రావడం అందర్ని అశ్చర్యపరిచింది. ఇంత మంది రావడానికి కారణం ఎవరనేది ఇప్పటికి తెలిసిరాలేదు..

**అసలేందుకు ఇదంతా..?**

ఖమ్మం నగరానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కమిటీ వచ్చింది.. పర్యావరణాన్ని రక్షించే ఈ టీమ్ పర్యావరణానికి హానికరం చేసే వాటిని, ప్రభుత్వ స్థలాలు, కేంద్రం పరిధిలో ఉండే భూములను అక్రమాలపై వీరు సర్వే చేసి విచారణ చేస్తారు. అందుకు గాను వారు ఖమ్మం వచ్చారు. ఖమ్మంలో ఎన్ఎస్పీ ల్యాండ్ ను ఓ నాయకుడు అక్రమించాడనే ఫిర్యాదు మేరకు వారు ఖమ్మం వచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే వచ్చిన అధికారుల వెంట మీడియా వెళ్తే కచ్చితంగా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన భూములను పరిశీలించే అవకాశం ఉందని భావించిన ఆ నాయకుడు మీడియాను పక్కకు మళ్లించేందుకు ఇదంతా క్రియేట్ చేశాడేమోనని ప్రజలు భావిస్తున్నారు. ఎందుకంటే 2000 కుటుంబాలు, 4వేల మందికి పైగా ప్రజలు ఖమ్మం నగరంలోని కలెక్టరేట్ కు కూతవేట దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిపైకి తరలిరావడం, పట్టపగలు అక్రమించుకునేందుకు ప్రయత్నించడం, అయినప్పటికి పోలీసులు నిమ్మకు నీరేత్తనట్లు వ్యవహరించడం, రెండుగంటల్లో పూర్తి చేయాల్సింది.. రోజంతా నడిపించడం చూస్తుంటే ఓ నేత ఈ ఇదంతా నడిపించారామోనని, ఆయనే ఈసినిమాకు తెరవెనక ఉన్న నాయకుడని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**పేద ప్రజల ప్లాన్ సక్సెస్ అయ్యిందా..?**

పేద ప్రజల నివాసం ఉండేందుకు భూమిని అక్రమించుకోవాలని ప్లాన్ ప్రకారం భూమిపైకి వచ్చిన నిరుపేదలకు నిరాశే మిగిలింది. రాజకీయ క్రీడకు నిరుపేదలు సమిదులైయ్యారని చెప్పాలి. సంఘటన చూసిన తరువాత చాలా మందికి తెలిసిందేమిటంటే..? నిరుపేదలు మాత్రం కొందరి స్వార్థానికి బలైయ్యారని అనుకుంటున్నారు. 2000 మంది నిరుపేదలు ఎంతో ఆశతో భూమి కోసం వస్తే, ఎదో జరుగుతుందనుకుని ఆశపడి కత్తులుకట్టార్లు తీసుకుని వస్తే.. చివరికి అధికారపక్షం తుస్సుమనిపించారు. ఆశలు నిరాశలైయ్యాయంటూ స్వయంగా బాధితులే అనుకుంటూ వెళ్తున్నపరిస్థితి ఏర్పడింది.. భూమి వస్తుందని ఆశపడి వేలాధి రూపాయలు ఖర్చు చేసి రేకులు, సిమెంట్ స్థంబాలను తెచ్చుకున్న నిరుపేదల కంట కన్నీరు కనిపించిదే తప్ప ఫలితం లేకపోయింది..? దీనికి కారణం ఎవరు..? వీరందరి నష్టాన్ని ఎవరు పూరించాలి.. అత్యంత పేదరికంలో, ఇంట్లో ఖర్చులకు కూడా డబ్బులు లేని నిరుపేదలకు వేల రూపాయలు ఖర్చు చేసి అక్కడికి వచ్చి గుడిసేలు వేసుకున్నారు. వారి పరిస్థితి ఏంటి..? ఎవరు వారిని అదుకోవాలి..?

**ప్రభుత్వ భూమిని వదులుకుంటారా..?**

ప్రధాన రహదారి వెంట, కలెక్టరేట్ కు అత్యంత దగ్గరగా ఉన్న వెలుగుమట్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిని ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు వదులుకుంటారా..? భూదాన్ భూమి అయిన, కాకపోయినప్పటికి అత్యంత కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ప్రభుత్వం ఎలా వదులుకుంటుంది.. ఒక వైపు కలెక్టరేట్ భవనం, ఆ పక్కనే ఈ ప్రభుత్వ భూమి ఉంటే ప్రభుత్వాధికారులకు కార్యాలయాలకో, ఆసుపత్రులకో, ఎదో ఒక అవసరాలకు ఉపయోగించుకుంటారే తప్ప పేదలకు అత్యంత కోట్ల విలువ చేసే భూమిని ఇస్తారా..? అంటే అది సాధ్యమయ్యే పనే కాదు. ఆ లాజిక్ ను నిరుపేదలు మర్చిపోయినట్లు ఉన్నారు.. ఆ భూమిని అక్రమించుకోవాలంటే బడా బాబులు, అర్థిక వేత్తలు, రాజకీయ ప్రధాన ప్రజాప్రతినిధులు అయితే ప్రభుత్వం వారికి కేటాయించే



అవకాశం ఉంటుంది కానీ. పేదకలు అంత్యంత విలువ చేసే భూమిని ఇచ్చే అవకాశం లేదని పలువురు మేధావులు చెబుతున్నారు. నిరుపేదలకు కాలువ గట్లపై, చెరువు లోతట్టు భూములను మాత్రమే ఇచ్చే అవకాశం ఉంది. భూదాన్ భూమిలో పట్టాలను ఇస్తే కచ్చితంగా కోర్టు ద్వారా ఫైట్ చేసుకుంటే ఫలితం దక్కే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తానికి కొందరి స్వార్థపు ప్రయోజనాల కోసం 2000 కుటుంబాల ప్రజలు బలిపశు వులైయ్యారనే విషయం అందరు తెలుసుకునే అవకాశం ఉంది. చూద్దాం రాబోయే రోజుల్లో ఏలాంటి పరిస్థితి ఉండబోతుందో..?

## తెరవెనక నడిపించిన నాయకుడేవ్వరు..?

పార్టీలు లేవు.. కమ్యూనిస్టులు లేరు.. రాజకీయ నాయకుల ప్రమేయం లేదు.. సలహాదారులు లేరు.. కానీ 2000 కుటుంబాల నిరుపేద ప్రజలు ఒక్కసారిగా భూమిపైకి రావడం, మహిళలు కర్రలతో కావలా కాయడం, పురుషులు గుడిసెలను నిర్మాణం చేయడం చూస్తుంటే పక్కా ప్లాన్ ప్రకారమే జరిగిందనిపిస్తోంది.. అసలు ఖమ్మం నగరంలోని, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండే ఇంతమంది వెలుగుమట్లకు ఒక్కరోజు, ఒకే సమయానికి ఎలా వచ్చారు..? ఎవరు వారందర్ని సమీకరించారు..? ఈ జన సమీకరణకు నాయకుడే వ్వరు..? ఎవరు మాట్లాడారు వాళ్ళతో.. ఎన్ని రోజులుగా ఈ ప్రక్రియ జరిగింది..? వారికి సలహాలు ఇచ్చిందేవ్వరు.? అనే విషయంపై సర్వత్ర చర్చ జరుగుతోం ది..? అసలు ఎవరు వీరందర్ని నడిపించిందనే విషయాన్ని పోలీసులు ఆ రా తీస్తున్నప్పటికి, ప్రజలు మాత్రం మాత్రం దీనంతటికి కార ణం ఖమ్మంలో ఉన్న ప్రధాన పార్టీ నాయకుడేనని అనుమానిస్తున్నారు..?

---

## వనజీవి రామయ్యకు పుత్ర శోకం

**- నివాళ్లు అర్పించిన తుంబూరు దయాకర్ రెడ్డి**



**(ఖమ్మం రూరల్-విజయంన్యూస్):**

పద్మశ్రీ వనజీవి రామయ్య కుమారుడు దరిపల్లి సైదులు ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో సైదులు మృతదేహాన్ని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, గౌని భుజంగ రెడ్డి, తిప్పిరెడ్డి వీరారెడ్డి, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు తదితరులున్నారు.

## తెలంగాణలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

**- ఈనెల 18న పార్లమెంట్ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం**

**- ప్రకటించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు రామనాదం**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



జిల్లా కార్యాలయంలో సభాధ్యక్షులు డాక్టర్ రామనాథం గారితో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో రేపు అనగా ఈ నెల 18న మధ్యాహ్నం 3 గంటలకు నూతనంగా ఎంపిక కాబడిన ఖమ్మం జిల్లా పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం, జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు భంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగాల సాంబశివరావు కార్యదర్శి నాగండ్ల మురళి, రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు కాపా కృష్ణమోహన్, అశ్వరావుపేట ఇంచార్జ్ కట్రం స్వామి దొర, కొత్తగూడెం ఇంచార్జ్ కనుకుంట్ల కుమార్, రానున్నారు కావున ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రాజ్యాంగం దిశగా బహుజనులు అడుగులు వేయాలి

- డీఎస్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు
- గెలిపిస్తే స్వచ్ఛమైన పాలన అందిస్తా నారపోగు దీప్తి

**తల్లాడ జులై 16 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో దళిత సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం పర్యటించారు. దళిత సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నారపోగు దీప్తిని ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ప్రకటించారు. ఆదివారం తల్లాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులు, బీసీలు, మైనార్టీలు, అగ్రకుల పేదలకు సరైన ఫలాలు అందడం లేదన్నారు. దళితులతో పాటు బీసీ మైనార్టీ వర్గాలు, రాజ్యాంగం దిశగా ప్రయాణించాలని సూచించారు. తమ సంక్షేమ సంఘం నుండి రాష్ట్రవ్యాప్తంగా 16 అసెంబ్లీ,



రెండు పార్లమెంటు స్థానాల్లో బరిలో పోటీ జరుగుతుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెబుతున్న ప్రభుత్వం వాటిని అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం వస్తే ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు సీజనల్ వ్యాధులతో సతమతమవుతు న్నారన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాక నిరుద్యోగ భృతి లేక రైతులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. తమ సంఘంతో పాటు ఉమ్మడి జేఏసీ అభ్యర్థిగా నారపోగు దీప్తిని బరిలో ఉంచుతామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తనను గెలిపిస్తే స్వచ్ఛమైన పాలన అందిస్తానని అభ్యర్థి నారపోగు దీప్తి అన్నారు. ఇప్పటికే తాను తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. వర్షం వస్తే ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తనను గెలిపిస్తే సేవకురాలుగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొలికపోగు ధర్మరాజు,తుంగా రామకృష్ణ, దాసరి శ్రీను, కంటే కేశవా తదితరులు పాల్గొన్నారు.



# బానోత్ దోర్జన్ కుటుంబానికి బీపీ నాయక్ పరామర్శ

**తల్లాడ జులై 16 (విజయం న్యూస్)**

మండలంలోని రామ నర్సయ్య నగర్ గ్రామ క్రియాశీల కార్యకర్త నూనవత్ నరేష్ అత్త బానోత్ దోర్జన్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మరణించగా ఆదివారం నాడు ఆ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ పరామర్శించారు. అనంతరం కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, వారి కుటుంబానికి తన ఆర్థిక సహాయాన్ని అందిస్తూ భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ గుగులోత్ కుమార్, పోలింగ్ బూత్ అధ్యక్షులు రాజా, యువకులు మహిళలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివంగత ఆర్టీసీ ఉద్యోగి దేవమణి పిల్లల కోసం

## లక్ష రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన ఉద్యోగులు

**ఖమ్మం డిపో ఉద్యోగుల ఆర్థిక సహకారం స్ఫూర్తిదాయకం**
**ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ప్రశంస**



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అమ్మానాన్నలను కోల్పోయి అనాధలుగా మిగిలిన ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి దేవమణి పిల్లల కోసం ఖమ్మం డిపో ఉద్యోగులు ఆదర్శవంతమైన,స్ఫూర్తిదాయకమైన ఆర్థిక సహకారం చేశారని అందుకు కారకులైన వారందరినీ ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు అభినందించారు. ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం బస్ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మం డిపో ఉద్యోగులందరి సహకారంతో జమ చేసిన రు. 1,00,000/- (ఒక లక్ష) లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో దేవమణి కుమార్తె పేరు మీద ఫిక్సుడ్ చేసి అందుకు సంబంధించిన డిపాజిట్ బాండ్ ను దివంగత దేవమణి కుమారుడు ప్రణవ తేజ్,కుమార్తె అశ్విత లకు ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ఉద్యోగుల అందరి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మనలో ఒకరిగా ఉండి చనిపోయిన ఉద్యోగిని పిల్లల కోసం మంచి ఆలోచన చేసి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం నిర్వహించారని అందుకు కారకులైన మహిళా ఉద్యోగులు మల్లికాంబ మరియు సలోమి లను ప్రశంసించారు. చనిపోయిన తోటి ఉద్యోగి పిల్లలను ఆదుకోవాలనే మంచి కార్యక్రమానికి సహకరించిన ఖమ్మం డిపో ఉద్యోగులందరినీ ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా మన తోటి కార్మికులను ఆదుకోవడానికి ఇదే రకమైన స్ఫూర్తితో అందరూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. దేవమణి పిల్లలు ప్రణవ తేజ్,అశ్వితలకు ఆర్టీసీ ఉద్యోగుల అందరి అండ,ఆశీస్సులు ఉంటాయన్నారు. పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు బాగా చదివి భవిష్యత్తులో మంచిగా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వారి తాతయ్య కోటయ్య,అమ్మమ్మ నాగరత్నం,బాబాయి శ్రీనివాసరావు,పిన్ని రమ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, డ్యూటీ చార్ట్ కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు, కండక్టర్ డ్యూటీ బుకింగ్ ఎడిసి జేవిలు, డ్రైవర్స్ డ్యూటీ బుకింగ్ ఎడిసి మూర్తి, ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ కానిస్టేబుల్ ఉషా, ఉద్యోగుల వెల్ఫేర్ బోర్డు సభ్యుడు దమ్మాలపాటి శ్రీనివాసరావు, ఆర్టీసి కార్మిక నాయకులు పిట్టల సుధాకర్, గుడిబోయిన శ్రీనివాస్,గుండు మాధవరావు, పగిళ్లపల్లి నర్సింహారావు, కిరణ్, రామకృష్ణ మహిళా ఉద్యోగులు అనిత, సరిత, భాగ్యలక్ష్మి, బేబీ, లక్ష్మి, కిరణ్మయి, ఆదిలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ జులై 16 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం నరసింహరావు పేట గ్రామం వద్ద వెలిసిన మొక్క పోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల పండుగ సందర్భంగా మహిళలు మొక్కులు చెల్లించుకునే అందుకు ఒక్కసారగా గ్రామం అంత అమ్మ వారికి బోనాలతో ఆలయంకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ. శ్రీనివాసరావు, బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు కేతినేని చలపతిరావు, పట్టణ అధ్యక్షులు జి.వి. ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు షేక్ కమల్ అన్నదానం

**తల్లాడ జులై 16 (విజయం న్యూస్)**

తల్లాడ మేజర్ పంచాయతీలో గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు షేక్ కమల్ చేయూతనిచ్చారు. సమ్మెలో పాల్గొంటూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్మికులకు సుమారు వందమందికి అన్నదానం నిర్వహించారు. షేక్ కమల్ సెంట్రింగ్ మేస్త్రి చేస్తూ కార్మికులకు చేయూతనివ్వడం గర్వకారణం అని పంచాయతీ కార్మికులు షేక్ కమల్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మస్తాన్ సిఐటియు సభ్యులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం

- ఖమ్మం రూరల్ మండలంలో రాయల పర్యటన
- బారుగూడెం లో గ్రామస్థుల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న రాయల

(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పర్యటించారు. మండలం లోని బారుగూడెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారు పడుతున్న ఇబ్బం దులను అడిగి తెలుసుకున్నారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని రాయల నాగేశ్వర రావు విమర్శించారు. కొట్లాడి సాధించుకున్న తెలం గాణ రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని ఆ



యన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో ప్రజలకు వివరించారు. కేసీఆర్ ను గద్దె దింపడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా నే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, 500రూపాయలకే గ్యాస్ ఇస్తామని తెలిపారు..

# కార్యకర్తల సమూహమే బీజేపీ

### బౌద్ధస్తూపం వద్ద సద్దుల సమావేశం
### హాజరైన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



(నేలకొండపల్లి-విజయం న్యూస్) భరతమాత పరమ వైభవ స్థితి కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తల సమూహమే భారతీయ జనతా పార్టీ అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బిజెపి జాతీయ పార్టీ పిలుపుమేరకు అన్ని అసెంబ్లీలలో నియోజకవర్గ స్థాయి నాయకులతో నిర్వహించే సద్దుల సమావేశాన్ని నేలకొండపల్లి మండలం బౌద్ధ స్తూపం వద్ద జరిపిన నేపథ్యంలో ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జన సంఘకాలము నుండి నేటి బిజెపి వరకు దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం నిజాయితీగా సైద్ధాంతిక భూమిక కోసం పనిచేసే కార్యకర్తలకు సద్దుల సమావేశంలో పాల్గొనడం ఆనందకరమైనదని శ్రీధర్ రెడ్డి అన్నారు. నేటి రోజుల్లో ఇతర రాజకీయ పార్టీలలో సభలు సమావేశాలు నిర్వహించాలంటే బీర్లు, బిర్యానీలు పంపిణీ చేయాల్సిన వికార పరిస్థితులు ఏర్పడ్డాయని, సమాజం ఇటువంటి పరిస్థితులను చీత్కరించే పరిస్థితి ఏర్పడిందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇకనుండి ప్రతి నెల మండల స్థాయిలో సభ్యుల సమావేశం నిర్వహిస్తామని స్వచ్ఛందంగా ఎవరి ఇంటి వద్ద నుండి వారు భోజనం క్యారేజీని తెచ్చుకొని సమావేశంలో పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం సమాజం అభివృద్ధి కోసం ఆలోచించే ప్రక్రియ అందరూ స్వాగతించదగినదని శ్రీధర్ రెడ్డి అన్నారు. అనంతరం నియోజకవర్గంలో పోలింగ్ బూత్ కమిటీలను ఈ నెల చివరి కల్లా పూర్తి చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు జులై 31వ తేదీ లోపు మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమాజంలో ప్రతిష్టులైన వ్యక్తులను స్వయంగా కలిసి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించి వారి మద్దతు కోరనున్నట్లు శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడగలిగిన సత్తా భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉన్నదని ప్రజలు విశ్వసిస్తున్నారని వారి విశ్వాసం మేరకు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని శ్రీధర్ రెడ్డి పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో కార్యకర్తలతో కలిసి కబడ్డీ ఆటలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్ జిల్లా సీనియర్ నాయకులు కోటి హనుమంతరావుబిజెపి మండల అధ్యక్షులు బజ్జూరి మల్లారెడ్డి బొడ్డుపల్లి ప్రసాద్ వేగినాటి రాంబాబు మండల ప్రధాన కార్యదర్శులు లంకపల్లి సాగర్ కొమరాభత్తిని వెంకన్న సీనియర్ నాయకులు బానియా నాయక్ మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడు మొయినుద్దీన్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గుండె ఉపేందర్. బూత్ అధ్యక్షులు కసాని ఉదయ్ కుమార్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మట్టా దయానంద్ విస్తృత పర్యటన

### పలువురికి పరామర్శ



**తల్లాడ జూలై 16 (విజయం న్యూస్)** తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో చర్చి ప్రార్ధనలు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం అన్నారుగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహిళలతో కలిసి కోలాటం ఆడారు. కేంద్రం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి మీ ఆశీస్సులు కావాలని ప్రజలను కోరారు. తల్లాడ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి ఆదివారము మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నీవాళ్లు నేర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొత్త వెంకట గ్రామానికి చెందిన సిరిసిల్ల సావిత్రి దినకరముకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన కరువుల రత్నమ్మ మొదటి వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. నరసరావుపేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా పూజా



కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నున్న రామకృష్ణ, అల్లరిగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, యూ డి సి చైర్మన్ మల్లికార్జునరావు, కృష్ణారెడ్డి, దుండేటి వీరారెడ్డి, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, వడ్డే రామారావు, దొడ్డ శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వాదించిన వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్



**తల్లాడ జులై 16 (విజయం న్యూస్)** తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన బి. ఆర్. యస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అనుచరుడు పగడాల నాగార్జున రెడ్డి కుమార్తె, సావిత్రి -శివారెడ్డి దంపతుల కుమార్తెలు శరణ్యా రెడ్డి, శ్రీజా రెడ్డిలకి ఓనిల అలంకరణ వేడుక కార్యక్రమం పినపాక నియోజకవర్గం, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్ర రాజు గారు హాజరై చిన్నారులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తల్లాడ మండల నాయకులు బొడ్డు. వెంకటేశ్వర్లు, ఉపేర్ల రామారావు, వెంకటేశ్వర్లు (పాపులు) కటారి క్రిష్ణ,పామర్తి. సత్యం, మాజీ ఎంపీటీసీ శ్రీను, పోతురాజు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వనజీవి రామయ్యకు పుత్రవియోగం

### గుండెపోటుతో మృతిచెందిన పెద్దకుమారుడు దరిపల్లి సైదులు
### నివాళ్లు అర్పించిన రాయల నాగేశ్వరరావు

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)** పద్మశ్రీ వనజీవి రామయ్య ఇంట్లో విషాదం నెలకొంది. ఆయనకు పుత్రవియోగం జరిగింది.. తన పెద్దకుమారుడు దరిపల్లి సైదులు(45) ఆదివారం అకాలమరణం చెందారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో నివాసం ఉంటుండున్న పద్మశ్రీ వనజీవి రామయ్య పెద్ద కుమారుడు దరిపల్లి సైదులు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆయన చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, వృక్ష ప్రేమికుడు, లక్షల మొక్కలు నాటి చరిత్ర సృష్టించిన వనజీవి రామయ్య నివాసంలో విషాదం నెలకొంది. ఈ మరణ వార్త తెలుసుకున్న రెడ్డిపల్లి గ్రామస్థులు బాధపడ్డారు. ఆ గ్రామం విషాదంలో మునిగిపోయింది. ఇక సైదులు మరణవార్త తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, ముత్తగూడెంగ్రామ సర్పంచ్ గోన్నె భుజంగ రెడ్డి, తిప్పిరెడ్డి వీరారెడ్డి, లింగ పెద్ద శ్రీనివాసరావు, ఉపేందర్ రెడ్డి రామాచారి, గోన్నె ప్రతాప్ రెడ్డి, కూసు నరేష్ రెడ్డి, గుడిచుట్టు గోపి, జయకాంత్ తదితరులు కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు జరగాలి

### వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై 16(విజయం న్యూస్):** ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని, వాటి వివరాలను వాట్సప్ ద్వారా పంపాలని వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సంవత్సరానికి జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికుల ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు తదితర అంశాలు ఇందులో ప్రదర్శించవచ్చిన, వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటోలు, ఆరు వ్యాఖ్యలతో ఆసక్తి గల వారు 9100678543 నెంబర్‌కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు 5లోగా పంపాల్సివుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మంలో బోనాల జాతర







ఎత్తుకొని అంగరంగ వైభవంగా డప్పు వాయిదాలతో, మేళాతాళ్లతో, డిజె సౌండ్ తో మరియు శివశక్తుల నృత్యాలతో అమ్మవారికి ఎంతో ప్రీతమైన నైవేద్యం వండుకుని బోనాలతో ఊరేగించుకుంటూ వచ్చి బొక్కల గడ్డ లోని శివ దుర్గ మందిరం నందు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, సిరి సంపాదలతో ఉండాలని మరియు చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. భక్తులు మొక్కులు సమర్పించారు. అనంతరం శివశక్తుల పూజారి గుర్రం పద్మ ఆధ్వర్యంలో శివశక్తుల బృందలతో ఆటపాటలతో బోనాలు తీయడం జరిగింది . తోలుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మంత్రి పి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్ లను ఘనంగా శాలవలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టౌన్ యువజన విభాగం ప్రదనకార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్, తోట రమేష్ , యశ్వంత్, నజీర్, 47, 48 డివిజన్ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్

**నిరుపేదలకు నిత్యావసర సరుకులు, చిన్నరులకు వస్తువుల పంపిణి**

**(ఖమ్మంకార్పోరేషన్-విజయంన్యూస్)**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో నివసిసున్న నిరుపేద ప్రజలకు మరియు పూరి గుడిసెలలో ఉంటున్న నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు మరియు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చిన్న పిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్ ప్యాకెట్స్, బట్టలు, ఆట వస్తువులు, దుప్పట్లు, చీరెలు, స్కూలుకు సంబంధించిన నోట్ బుక్స్ తదితర వస్తువులను స్థానిక సమాజ సేవకుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ మా నాన్న బడుగు బలహీన వర్గాల నాయకుడు కీర్తిశేషులు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ గత 17 సంవత్సరాలుగా నిరుపేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అండదండగా ఉంటున్నందుకు ఎంతగానో సంతృప్తి నిచ్చింది అన్నారు. కరోనా సమయంలో కూడా అన్ని వర్గాల ప్రజలకి అండదండలుగా ఉండి సేవలందియటం జరిగింది. అందుగ్గాను భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేసినారు. భవిష్యత్తులో కూడా ఇలాగనే ప్రజలకు అండగా ఉండాలని ప్రజల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

## లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న భట్టి దంపతులు

**మొదటి పేజీ తరువాయి..**

ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దగ్గరికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారికి భట్టి దంపతులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆశీర్వచనం చేసి అమ్మవారి పసుపు, కుంకుమ, ప్రసాదాన్ని ఆలయ పండితులు అందజేశారు. సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో



కాంగ్రెస్ శ్రేణులు భట్టి విక్రమార్క దంపతులకు ఆలయ వద్ద ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. ఆలయానికి వచ్చిన భట్టి విక్రమార్కను బందోబస్తు పర్యవేక్షణకు విచ్చేసిన అడిషనల్ డీజి సుధీర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండే విధంగా లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారు చూడాలని, అందరుబాగుండాలని, అందులో మేము ఉండాలని అకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరు చాలా కష్టాల్లో ఉన్నారని, వారందర్ని కాపాడాలని, ఈ ప్రభుత్వ చీడ నుంచి ప్రజలను రక్షించాలని కోరారు. ప్రజలందరి ఆశీస్సుల మేరకు, వారి ఇచ్చిన అండదండలతో నేను 109 రోజుల పాటు పాదయాత్ర చేసి విజయవంతంగా ముగించడం జరిగిందన్నారు. ఎందరో ప్రజలు నన్ను కలిసి సమస్యలను చెప్పుకున్నారని, ప్రభుత్వం వస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని హామినిచ్చారు.

## తెలంగాణ రైతు సంఘం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి...

**(కూసుమంచి-విజయంన్యూస్)**

ఈనెల 17, 18 తేదీలలో మండలంలోని మల్లేపల్లి గ్రామంలో బి .కే. ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే తెలంగాణ రైతు సంఘం శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని యడవెల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... నేడు రేపు తెలంగాణ రైతు సంఘం రాజకీయ శిక్షణ తరగతులు మండలంలోని మల్లేపల్లి గ్రామంలో గల ఫంక్షన్ హాల్లలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల రైతు సంఘం నాయకులు యడవెల్లి రమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం గురుమూర్తి, రైతు సంఘం మండల కార్యదర్శి గంగాధర్, రైతు సంఘం మండల నాయకులు వెన్ను ఉపేందర్, చీర్ల రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

